


అర్జున్ సమాచారం

PRGI NO: TGTEL/25/A5314

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaachaaram.com | మంగళవారం 9, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 163 | పేజీలు : 8 , వెల.2.00

# గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారు?

- మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు?
- హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరు?
- గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బంది..
- ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి..
- బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి..
- కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అర్జున్ సమాచారవమ్ ప్రతినిధి


బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారు? అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారు? అని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరు? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బంది..? అని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారు..? అని ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ).. భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

### ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి..

ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు.

### బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి..

గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు.





## ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

2



## రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

2



## భారత్ వద్ద 190 అణ్వా యుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది.

2



2

## హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి

## కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం



2

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు.



2

## నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్షన్: సీపీ సజ్జనార్

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్..



2

### స్క్రీనింగ్ కట్టుదిట్టం: మంత్రి దామోదర్

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క

అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు.



2

## దేశంలో 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు.. హర్దీప్ సింగ్ పురీ

న్యూఢిల్లీ:

హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని, 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ (ఝుతీసవవజూ ాఱఅస్త్రష్ట్రాబతీఱ) తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జల సంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు.

# ఢిల్లీలో భారీ ఈదురుగాలులు.. మూడు విమానాల ధ్వంసం..

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆదివారం సాయంత్రం ప్రకృతి ఒక్కసారిగా ప్రకోపించింది. అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా విమానాశ్రయంలోని స్టెప్స్ లాడర్ వేగంగా విమానాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన మూడు నారోబాడీ (ఎయిర్‌బస్ ఏ320) విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో విమానాల్లో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.ఆదివారం సాయంత్రం సుమారు 4:40 గంటల ప్రాంతంలో టెర్మినల్-2 సమీపంలోని విమానాల పార్కింగ్ బేల వద్ద ఈ సంఘటన జరిగింది. అంతవరకూ సాధారణంగా ఉన్న వాతావరణం నిమిషాల వ్యవధిలోనే మారిపోయింది. అకస్మాత్తుగా వీచిన భారీ గాలులు, తుపాను దాటికి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలకు చెందిన స్టెప్స్ లాడర్ విమానాలపైకి దూసుకెళ్లింది. చూస్తుండగానే పార్క్ చేసి ఉన్న ఎయిర్‌బస్ ఏ320 విమానాలను ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాజ్యసభకు టీఎంసీ ఎంపీ రాజీనామా, కేంద్ర మంత్రిని కలిసిన 11 మంది ఎంపీలు

న్యూఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యాయి. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి సోమవారంనాడు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకుంటున్నట్టు ప్రకటించారు. పార్టీని వీడుతున్నట్టు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి ఆయన లేఖ రాశారు. మరో ఎంపీ కోయల్ మల్లిక్ కూడా తన రాజ్యసభ స్థానానికి రాజీనామా చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది. టీఎంసీ సీనియర్ నేతల్లో ఒకరైన సుఖేందు రాజీనామా అనంతరం ఆ పార్టీలో వేగంగా రాజకీయ సమీకరణలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా సుఖేందును 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు న్యూఢిల్లీలో కలుసుకున్నారు. టీఎంసీ చీలక వర్గంగా ఏర్పడేందుకు గల అవకాశాలపై ఎంపీలంతా చర్చించినట్టు తెలుస్తోంది. అయితే చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని చెబుతున్నారు.

**కేంద్ర మంత్రి, సీఎం సువేందును కలిసిన ఎంపీలు**

కాగా, టీఎంసీకి రాజీనామా చేసిన సుఖేందు శేఖర్, మరో 11 మంది టీఎంసీ ఎంపీలు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను న్యూఢిల్లీలో కలుసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి కూడా పాల్గొన్నారని తెలుస్తోంది. హాజరైన 11 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో హౌరా ఎంపీ ప్రసూన్ బెనర్జీ, బర్ధమాన్ పూర్బ ఎంపీ షర్మిలా సర్కార్, బంకురా ఎంపీ అరూప్ చక్రవర్తి, ఝూగ్రామ్ ఎంపీ కలిపాడా సోరెన్, కూచ్ బెహర్ ఎంపీ జగదీష్ చంద్ర బసునియా, బరాసత్ ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్, బరాక్‌పోర్ ఎంపీ పార్థ భౌమిక్, ముధురాపూర్ ఎంపీ బాపి హల్దార్, బీర్భూమ్ ఎంపీ శతాబ్ది రాయ్, బోల్‌పూర్ ఎంపీ అసిత్ కుమర్ మల్, మేదినీపూర్ ఎంపీ జూన్ మలియా ఉన్నారు.

**సుఖేందు ఘాటు లేఖ**

పార్టీలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతిని తన రాజీనామా లేఖలో సుఖేందు శేఖర్ ప్రస్తవించారు. మహిళల అణిచివేత, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశ్రమ, ఉపాధి, శాంతిభద్రతలతో సహా పలురంగాల్లో నెలకొన్ని అరాచకరాన్ని ప్రజలు తిరస్కరించినట్టు పేర్కొన్నారు. బెంగాల్ చరిత్రలో తొలిసారి ఓటర్లుకు బీజేపీకి భారీ విజయాన్ని అందించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందన్నారు. ఢిల్లీలో సోమవారంనాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో మమతాబెనర్జీ పాల్గొన్న సమయంలో ఈ కీలక పరిణామాలు చేటుచేసుకున్నాయి.

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు.. పాకిస్థాన్ దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

న్యూఢిల్లీ అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారతదేశం తన అణ్వాయుధాల నిల్వలను క్రమంగా పెంచుకుంటోంది. ప్రస్తుతం భారత్ వద్ద 190 అణ్వాయుధాలు ఉన్నాయి. భారత్ గతేడాది 180 అణ్వాయుధాలను కలిగి ఉండగా, ఈ ఏడాది మరో పదింటిని జోడించింది. మరోవైపు అణ్వాయుధాల విషయంలో భారత్ కంటే పాకిస్థాన్ వెనుకబడి ఉంది. ప్రస్తుతం పాక్ వద్ద 170 అణ్వాయుధాలు ఉన్నాయి. పాక్ కంటే భారత్ దగ్గర 20 అణ్వాయుధాలు ఎక్కువగా ఉన్నాయి.స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తాజాగా ఈ గణాంకాలను వెల్లడించింది. భారత్ ప్రస్తుతం దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధి, సముద్ర ఆధారిత అణు నిరోధక సామర్థ్యాల విస్తరణ, ఆధునిక డెలివరీ వ్యవస్థలపై దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా అగ్ని-వి, కొత్త తరం క్షిపణి వ్యవస్థలు భారత వ్యూహాత్మక బలాన్ని పెంచుతున్నా యని సిప్రీ పేర్కొంది. ఇక, ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలున్న దేశాలుగా రష్యా (5420), అమెరికా (5042) తొలి రెండు స్థానాల్లో నిలిచాయని సిప్రీ వెల్లడించింది 2026). ఆ తర్వాతి స్థానంలో చైనా (620) ఉంది. ఇక, ఆ తర్వాత ఫ్రాన్స్ (370), బ్రిటన్ (225), ఇజ్రాయెల్ (90), ఉత్తరకొరియా (60) దేశాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను కలిగి ఉన్న దేశాలు 9 ఉన్నాయి. ఈ 9 దేశాల వద్ద మొత్తం 12 వేలకు పైగా అణ్వాయుధాలున్నాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్..

హైదరాబాద్,

ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో ఎబోలా అప్రమత్తతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగిటివ్ వచ్చిందని.. మరోసారి నమూనాల కోసం పరీక్ష చేశామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఐసోలేషన్ సదుపాయాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఎబోలా టెస్టింగ్ కిట్లు అందాయని.. పరీక్షలు ప్రారంభించినట్లు సీసీఎంబీ అధికారులు తెలిపారు. తప్పుడు చిరునామాలు ఇచ్చే ప్రయాణికులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి దామోదర్ హెచ్చరించారు. ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని అధికారులను.. మంత్రి ఆదేశించారు. ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషా సిబ్బందిని విమానాశ్రయంలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్యం -- పోలీసు -- ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందొద్దని.. అపోహలు నమ్మొద్దని చెప్పారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలతో తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# మోదీ పాలనలో రాజ్యాంగంపై దాడులు పెరిగాయి

**మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడింది**

**బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష**

**దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది**

**పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయి**

**ఎంఎస్‌ఎమ్‌ఈ రంగం తీవ్ర సంక్షోభం**

**సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలి**

**అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే**

ఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ( చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (గా×=)తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్‌ఎమ్‌ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారు చేస్తారన్నారు. హరీశ్ రావు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. హెడ్ లైన్స్ కోసం హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన మండి పడ్డారు.150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దానిని పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు ఉన్నారని గుర్తు చేశారు. ఆయన్ని కూడా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో 600 ఎంజీడీ వాటర్ సప్లై హైదరాబాద్ మహానగరానికి ఉందన్నారు.పదేళ్ళలో ఒక్క ఎంజీడీ వాటర్ కూడా హైదరాబాద్‌కు బీఆర్ఎస్ తీసుకు రాలేదని ఆయన చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి కెనాల్ నిర్మాణం చేయకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో సగం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులు చేయడం సాధ్యమా? అని తెలంగాణ ప్రభుత్వ వీప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. భూబకాసురల విష యంలో హైడ్రా.. హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. నాడు కేసీఆర్ మాట్లాడిన మాటలనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని స్పష్టం చేశారు. అందులో తప్పేముందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధిస్తున్న బీఆర్ఎస్ నేతలకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చురకలంటించారు.

# ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు (సోమవారం) లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు.ఈ నాలెడ్జ్ సెంటర్ కోసం ప్రభుత్వం రూ. 110 కోట్లు నిధులు కేటాయించిందని.. అందులో ఈరోజు రూ.50 కోట్లు మంజూరు చేశామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని చెప్పుకొచ్చారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల వరకు ఈ భవన నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్‌లో శిక్షణ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్స్ నిర్వహించి విజ్ఞానాన్ని అందరికీ పంచుతామని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. లోయర్ ట్యాంక్ బండ్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌తో పాటు నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్ ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దానికి బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌గా నామకరణం చేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో అదృశ్యమైన బీటెక్ విద్యార్థి మృతి

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి అదృశ్యమైన బీటెక్ విద్యార్థి రాహుల్ ఉదంతం విషాదాంతంగా ముగిసింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ ప్రాంతంలో ఒక బావిలో దూకి అతను ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.సమాచారం ప్రకారం.. జగిత్యాల జిల్లా అయిలాపూర్‌కు చెందిన రాహుల్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఈ నెల మే 27న కాలేజీ సమీపంలో కొంతమంది సీనియర్ విద్యార్థులు అతడిని ర్యాగింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఘటన జరిగిన రోజే రాహుల్ కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.విద్యార్థి కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సింగరాయకొండ సమీపంలో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. అక్కడ ఓ బావిలో దూకి రాహుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ర్యాగింగ్ కారణంగానే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నాంపల్లి పరిసరాల్లో ట్రాఫిక్ డైవర్శన్: సీపీ సజ్జనార్

హైదరాబాద్:

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు రాత్రి 9 గంటల నుంచి చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 25 వేల మంది హైదరాబాద్‌కు చేరుకున్నారని వెల్లడించారు.

**భద్రతా ఏర్పాట్లు**

చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీపీ తెలిపారు. భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వివిధ భాషల్లో సూచనలు, సమాచారాన్ని అందిస్తున్నామని చెప్పారు.

**రూమర్స్ నమ్మొద్దు**

హైదరాబాద్‌లో నివసించే వారు రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైతే రేపు వచ్చి చేప ప్రసాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సరిపడా చేప ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఎన్జీవో సంస్థల వద్ద కూడా పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ టీమ్స్, మఫ్టీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.



# దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

## వశిష్ట గోదావరిలో పడి యువకుడు మృతి

**భీమవరం,**

పశ్చిమగోదావరి జిల్లా వశిష్ట గోదావరి నదిలో స్నానానికి దిగి ఓ యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషాద సంఘటన ఆచంట మండలంలో చోటు చేసుకుంది. పిప్పర గ్రామానికి చెందిన జక్కంశెట్టి భానుప్రసాద్ (18) అనే యువకుడు వల్లూరు పంచాయతీ గెద్దాడవారిపాలెం లోని తన అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటున్నాడు. శుక్రవారం తన స్నేహితులతో కలిసి కరుగోరుమిల్లి పురస్కార రేవు వద్ద సరదాగా గోదావరిలో స్నానానికి దిగిన భానుప్రసాద్, అకస్మాత్తుగా కాలుజారి నీటిలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ÷ర్ సిబ్బంది గజఈతగాళ్లతో గాలించగా శుక్రవారం రాత్రికి భానుప్రసాద్ మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గతంలోనే మరణించగా, తల్లి ఉపాధి కోసం విదేశాల్లో ఉంటోంది. కంటికి రెప్పలా చూసుకుంటున్న మనవడు కళ్లముందే అనంతలోకాలకు వెళ్లిపోవడంతో అమ్మమ్మ, తాతయ్యలతో పాటు బంధువులు, స్నేహితుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఆచంట ఎస్సై కే. వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోలీసులకు లొంగిపోయిన సిఐ చినమల్లయ్య

**పల్నాడు,**

అత్యాచారం కేసులో గత కొన్ని వారాలుగా పరారీలో ఉన్న సీఐ చినమల్లయ్య ఎట్టకేలకు శనివారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో వినుకొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అధికారుల ముందు లొంగిపోయారు. తనపై సీఐ చినమల్లయ్య అత్యాచారం చేశాడంటూ.. ఏప్రిల్ 29న ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిన చినమల్లయ్య, పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటూనే ముందస్తు బెయిల్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే, ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను అటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతో పాటు, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా కొట్టివేయడంతో ఆయనకు చట్టపరంగా ఎలాంటి ఊరట లభించలేదు. అన్ని కోర్టుల్లోనూ పిటిషన్లు తిరస్కరణకు గురికావడంతో అరెస్ట్ తప్పదని భావించిన చినమల్లయ్య, చివరికి వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ప్రస్తుతం ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ జరుపుతున్నారు.

## రాజ్యసభకు లింగమనేని నామినేషన్

### కూటమి ఎమ్మెల్యేలు మద్దతుగా హాజరు

### స్వగ్రామంలో రమేశ్‌కు మద్దతుగా సంబరాలు

**అమరావతి,**

రాజ్యసభ అభ్యర్థిగా జనసేన తరపున లింగమనేని రమేష్ అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. రమేష్ నామినేషన్ పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు తెదేపా ఎమ్మెల్యేలు, ఒక భాజపా ఎమ్మెల్యే సంతకాలు చేశారు. రమేష్ వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్ నాయకర్, వంశీకృష్ణ శ్రీనివాస్, దేవ వరప్రసాద్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, కాగిత కృష్ణ ప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ఎన్ ఈశ్వర రావు (బీజేపీ) వెళ్లారు. జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ నామినేషన్ దాఖలు చేశారు. రమేశ్ నామినేషన్‌ను 10 మంది కూటమి ఎమ్మెల్యేలు ప్రతిపాదించారు. రమేష్ నామినేషన్‌పై ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు. లింగమనేని వెంట మద్దతుగా కూటమి ఎమ్మెల్యేలు వెళ్లారు. జనసేన అభ్యర్థిగా రాజ్యసభకు నామినేషన్ వేసినట్లు రమేశ్ తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరిచిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లింగమనేని రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నిక అయ్యాక అందరితో మరోసారి మాట్లాడుతానని రమేశ్ వెల్లడించారు. ఇదిలావుంటే లింగమనేని రమేశ్ రాజ్యసభకు ఎంపికవడంపై స్వగ్రామం మొవ్వ మండలం పెద్ద ముత్తెవిలో సంబరాలు అంబరాన్నంటాయి. రమేశ్.. గ్రామస్థాయి నుంచి రాజ్యసభ వరకు ఎదిగారని గ్రామస్థులు తెలిపారు. పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి ఆలయంలో రమేశ్ విజయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టుదలతో చిన్న వ్యాపారాల నుంచి రమేశ్ ఎదిగారని హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు అన్నారు. రమేశ్‌కు ఇంకా ఉన్నత పదవులు రావాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

## నార్సింగ్ స్టేషన్‌కు బొల్లా బ్రహ్మనాయుడు

### కాంచీపురం నుంచి తరలించిన పోలీసులు

**హైదరాబాద్,**

:గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో వైసిపి నేతలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. పరారీలో ఉన్న ఆయన్ను తమిళనాడులోని కాంచీపురం నుంచి నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంచీపురం నుంచి రోడ్డు మార్గం గుండా నార్సింగికి పోలీసులు తీసుకొస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌లో స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన తర్వాత బ్రాహ్మనాయుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. భూకబ్జా కేసులో ఇప్పటి వరకు ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రాహ్మనాయుడి అరెస్ట్‌తో ఆ సంఖ్య ఆరుకు చేరింది. మాజీ ఎమ్మెల్యేను నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారన్న సమాచారంతో పీఎస్ వద్దకు పెద్ద సంఖ్యలో వినుకొండ వైసీపీ కార్యకర్తలు చేరుకున్నారు. శుక్రవారమే బ్రహ్మనాయుడిని కాంచీపురంలో అరెస్ట్ చేసిన పోలీసులు.. అక్కడ స్థానికంగా ఉన్న కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం నార్సింగి పీఎస్‌కు తరలించారు. గండిపేటలోని సర్వేనెంబర్ 18లో సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో తొమ్మిది ఎకరాలకు పైగా కాజేసేందుకు నిమ్మల కుటుంబసభ్యులు కుట్రపన్నారు. అందుకోసం నకిలీ జీవోలు, నకిలీ పత్రాలను సృష్టించడంలో మధ్యవర్తి రాధాకృష్ణకు బ్రహ్మనాయుడు సహకరించారని ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం రూ.12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు సైబరాబాద్ పోలీసుల దర్యాప్తులో బయటపడింది.



తహశీల్దార్ ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ, నిమ్మల కుటుంబ సభ్యులు కలిసి ఈ కుట్ర పన్నినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఐదు మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు విషయం తెలిసిన వెంటనే బ్రహ్మనాయుడు పరారీలో ఉన్నారు. ఆయనపై సైబరాబాద్ పోలీసులు నిఘా ఉంచారు. కొంతకాలం బెంగళూరులో ఉన్న బ్రహ్మనాయుడు అక్కడి నుంచి కేరళకు వెళ్లి ఆపై తమిళనాడులోని కాంచీపురంకు వెళ్లారు. బ్రహ్మనాయుడు కాంచీపురంలో ఉన్నట్లు సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసుల బృందం, ఈవోడబ్ల్యూకు సంబంధించిన మరో బృందం అక్కడకు చేరుకుని మాజీ ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నారు.

### కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద

### దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు

### కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు

**రాజమహేంద్రవరం,**

దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిధి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం
విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి



పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు.ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం కోసం అడ్డగోలు నిర్ణయాలు

### భూముల విలువలకు తోడు..మద్యం ధరలు

### ఈ నెలలోనే మద్యం ధరలు పెంచే యోచన

**హైదరాబాద్,**

రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలను పెంచేసింది. ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఎట్టకేలకు శుక్రవారం నుంచి అమలులోకి తెచ్చింది. మరో వారం పదిరోజుల్లో మద్యం ధరలు కూడా పెరగనున్నాయి. ఒక్కో బాటిల్‌పై 80 నుంచి వందవరకు పెంచుతారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. లిక్కర్ తయారీ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మద్యం ధరలను పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం. ముడి సరుకుల ధరలు, రవాణా ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో మద్యం ధరలను కూడా పెంచాలని లిక్కర్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈమేరకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు పెంచడం ద్వారా ఉచిత పథకాలకు ఢోకా లేకుండా చూసుకుంటున్నారు. అలాగే భూములను కూడా ఎక్కడిక్కడ తెగనమ్ముతున్నారు. ఇదిలావుంటే ఈసారి భూముల విలువలు పెరుగుతాయనే అనుమానంతో ఆస్తుల క్రయ, విక్రయదారులు గురువారం వరకు పెద్ద మొత్తంలో స్లాట్లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా, భూముల మార్కెట్ విలువలు రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రాగానే రిజిస్ట్రేషన్లు తక్కువ సంఖ్యలో అయ్యాయి. ప్రతి జిల్లాలో సగటున 50శాతం వరకు భూ విలువలు పెరగ్గా, కమర్షియల్ ప్రాంతాల్లో భారీగా పెంచారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు పెద్దగా పెంపు లేదని చెబుతున్నా, ప్రాంతాల వారీగా పెరిగిన మార్కెట్ విలువలను చూస్తుంటే రిజిస్ట్రేషన్ల భారం అధికంగానే ఉంది. భూముల ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలతో పాటు అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న చోట మార్కెట్ విలువలను 50శాతం మేర పెంచారు. గ్రామీణ, పట్టణాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి శాస్త్రీయంగా మార్కెట్ విలువలను సవరించామని అధికారులు చెబుతున్నా, ఆస్తుల క్రయ విక్రయదారులకు భారీగానే భారం మోపారని తెలుస్తోంది. ధరలు



పెరుగుతాయని ముందస్తు సమాచారం తోనే పాత ధరలకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పలువురు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. భూముల విలువలు సవరణతో మార్కెట్ విలువ ప్రకారం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్లు భారం కానున్నాయి. వాస్తవానికి ఏటా కొంత మేరకు మార్కెట్ విలువలను సవరించాల్సిన ప్రభుత్వం ఏకంగా ఒకేసారి పెంచడంతో ఆస్తుల క్రయవిక్రయదారులపై భారం పెరిగింది. ప్రజలపై భారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానాను నింపేలా మాత్రమే అధికారులు కసరత్తు చేశారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అధికారులు గతంలో ఉన్న మార్కెట్ విలువలను రెట్టింపు చేశారని, ఇది శాస్త్రీయంగా లేదని పలువురు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల విలువను సైతం భారీగా పెంచడంతో ఆస్తుల కొనుగోలుదారులు ఆందోళనకు గురవుతున్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో 100శాతం మేరకు మార్కెట్ విలువలను పెంచారు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో, రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్న చోట స్వల్పంగా పెంచినా, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరేలా మార్కెట్ విలువను పెంపుదల చేశారు. మార్కెట్ విలువలు పెరగడంతో స్టాంపు డ్యూటీ, ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల భారం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధికంగానే ఉండనుంది.

## కరీంనగర్‌లో కూలిన లిఫ్ట్

**కరీంనగర్,**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పెను ప్రమాదం తప్పింది. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు కరీంనగర్‌కు ఎమ్మెల్యే వెళ్లారు. అయితే, కెమిస్ట్ భవన్ రెండో అంతస్తు నుంచి దిగుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక కారణాల వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా రెండో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు పడిపోయింది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు లిఫ్ట్‌లో మరో ఆరుగురు ఉన్నారు. ఏం జరుగుతుందో అర్థం కాక వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, ఎమ్మెల్యే కవ్వంపల్లి లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారని తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, ఆయన అభిమానులు ఆందోళన చెందారు.

## ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం

### అకాల్ తఖ్త్ వద్ద ఖలిస్తాన్ అనుకూల నినాదాలు

**చండీఘడ్,**

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న ప్రముఖ సిక్కు మత కేంద్రం అకాల్ తఖ్త్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు వినిపించాయి. సిక్కు మిలిటెంట్ నాయకుడు జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలే పోస్టర్లు వెలిశాయి. జూన్ 6, 1984న భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ బ్లూ స్టార్‌లో భింద్రన్‌వాలే మరణించారు.ప్రతి ఏటా జూన్ 6వ తేదీన సిక్కు సమాజంలోని కొన్ని వర్గాలు 'ఘల్లోఘారా దివస్'గా పాటిస్తాయి. ఈ ఏడాది కూడా భింద్రన్ వాలేను స్మరించుకుంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పంజాబ్ పోలీసులు అమృత్‌సర్, దాని పరిసర ప్రాంతాలలో విస్తృతమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల ప్రత్యేక డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ సిన్హా జూన్ 4న జిల్లాలో పర్యటించి, బలగాల మోహరింపును సమీక్షించారు. దాదాపు 4,000 మంది పోలీసు సిబ్బందిని రక్షణ కార్యక్రమాల్లో భాగం చేశారు. కాగా, భింద్రన్‌వాలేను సిక్కు సమాజంలోని కొంతమంది అమరవీరుడిగా భావిస్తే, మరికొందరు ఆయనను పంజాబ్‌లో తీవ్రవాద ఉద్యమానికి ప్రతీకగా చూస్తారు.

## వేలేరుపాడులో అగ్నిప్రమాదం

ఏలూరు, వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. మృతుల వివరాలు, అగ్నిప్రమాదానికి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## అదుపుతప్పి బోల్తాపడ్డ కారు

నాగర్ కర్నూల్, జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్ మరో వ్యక్తి కారులో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై వెళుతున్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో కారు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బాలు, ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు బాలు, ప్రవీణ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.----------

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

## కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద

## దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు

**రాజమహేంద్రవరం,**

దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిధి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం
విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి



పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు.ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం...

# సంక్షోభ సమయం.. క్లీన్ ఎనర్జీయే శరణ్యం

ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ఇంధన సరఫరాలకు తీవ్ర ఆటంకాలు తప్పడం లేదు. ఫలితంగా చమురు ధరలు అడ్డూఆపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచంలో వాతావరణ మార్పులవల్ల అత్యధికంగా నష్టపోతున్న దేశాలు మరో తీవ్ర సమస్యయిన శిలాజ ఇంధనాల షాక్‌కు గురవుతున్నాయి. ఈ దేశాల ఇంధన దిగుమతుల బిల్లులు భారీగా పెరిగిపోతుండగా క్లీన్ ఎనర్జీ వైపు దృష్టి మళ్లిస్తున్నాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి పునరుత్పాదక ఇంధన వనరులను అంటే సౌరశక్తి, పవనశక్తి ఉపయోగించడం వైపు నిమగ్నమవుతున్నాయి. భారత్ కూడా క్లీన్ ఎనర్జీ వైపు మొగ్గు చూపుతోంది. ప్రస్తుతం దేశంలో పునరుత్పాదక శక్తి వినియోగం 40% వరకు ఉంటోంది. ఇందులో జలవిద్యుత్ 12 శాతం, సౌర, పవన విద్యుత్ 21 శాతం వరకు వినియోగమవుతున్నాయి. దేశంలో 8.50 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ ఈ సంఖ్యమారుతుంది. అభివృద్ధికి తగ్గట్టు అవసరాలు పెరుగుతుంటాయి. విద్యుత్ ఉత్పత్తి కోసం భారత్ శిలాజ ఇంధనాలపై 74 శాతం ఆధారపడి ఉంది. సౌర విద్యుత్ ప్లాంట్లు ఉన్నా వాటి సామర్థ్యం 33 శాతం వరకు ఉండటంతో పవన విద్యుత్ ప్లాంట్లపై ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. 2023 జూన్ 30 వరకు దేశంలో వ్యవస్థీకృతమైన పవన విద్యుత్ సామర్థ్యం 43,773 మెగావాట్లు కాగా, 202223 ఆర్థిక సంవత్సరంలో పవనశక్తి నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ 71,814 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. పవన విద్యుత్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ ఉన్నాయి. అయితే 2029 30 నాటికి 99,895 మెగావాట్ల పవన విద్యుత్‌ను సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం 800 కన్నా ఎక్కువ సంఖ్యలో పవన విద్యుత్ ప్లాంట్లు దేశంలో ఉన్నాయి. దేశంలో ఈ రోజు 46 గిగావాట్ పవన విద్యుత్ నెలకొల్పడానికి అవకాశం ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ సంఖ్య పెరుగుతుంది. 1996లో కేవలం 38 మెగావాట్ల వరకు ఉండే పవన విద్యుత్ ఇప్పుడు 46 మెగావాట్ సామర్థ్యానికి చేరుకుందని కేంద్రం పేర్కొంది. ఆఫ్‌షోర్ విండ్ కెపాసిటీని వినియోగించుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈమేరకు నిధులు అందించి సహకారం మరింత విస్తరింప చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తోంది. ఈ ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టులకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ (ఎన్ఐడబ్ల్యుఇ) గాలి వేగాన్ని లెక్కించే లిడార్స్ అనే పరికరాలను రెండు ట్యుటికోరన్ పోర్టు లోను, మరోటి యుదాన్ గుడి ప్రాంతం లోనూ నెలకొల్పింది. ఆ రీజియన్లలో ఏడాదికి 7 నుంచి 8 నెలల పాటు సెకండ్‌కు 9.5 నుంచి 10 మీటర్ల వేగంతో గాలి వీస్తుందని లిడార్స్ డేటా వెల్లడించింది. ప్రపంచం మొత్తం మీద వ్యవస్థాపిత పవన విద్యుత్‌లో 80 శాతం సామర్థ్యం అమెరికా, భారత్, చైనా, జర్మనీ, డెన్మార్క్, స్పెయిన్ దేశాల భారీ ఆఫ్‌షోర్ విండ్ ఫార్మ్ నుంచే వస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ స్థాయి పవన విద్యుత్ సామర్థ్యం 1997లో 7.5 గిగావాట్ల నుంచి 2018 నాటికి 564 గిగావాట్ స్థాయికి పెరిగింది. ఇక సౌరశక్తి వినియోగాన్ని పరిశీలిస్తే వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా నష్టపోతున్న దేశాలు సౌరశక్తి వినియోగంలో అమెరికాను ఇప్పటికే అధిగమించాయని గ్లోబల్ ఎనర్జీ థింక్ టాంక్ 'ఎంబర్' నివేదిక వెల్లడించింది. బాల్యం నవ్వితేనే శాంతి వికసిస్తుంది వాతావరణ మార్పుల వల్ల అత్యంత ప్రమాదంలో ఉన్న దేశాల అంతర్జాతీయ భాగస్వామ్యం 'క్లైమేట్ వల్నరబుల్ ఫోరమ్ (సివిఎఫ్) వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, తక్షణ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. దీనికి అనుబంధంగా 'వి 20' అనే ఆర్థిక మంత్రుల సమూహం (సివిఎఫ్ వి 20) వాతావరణ మార్పుల వల్ల కలిగే ఆర్థిక నష్టాలను ఎదుర్కోవడానికి, నిధుల సమీకరణకు కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సివిఎఫ్ వి 20 పరిధిలో వాతావరణ మార్పులకు అత్యంత సున్నితంగా ఉండే 74 దేశాల్లో దాదాపు 46 శాతం దేశాలు విద్యుత్ డిమాండ్‌లో సౌరశక్తి వాటా విషయంలో అమెరికా కంటే ముందున్నాయి. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, చిన్నదీవుల దేశాలు ఇవన్నీ ప్రపంచ జనాభాలో ఐదోవంతు అంటే 1.7 బిలియన్ మంది జనాభా కలిగి ఉన్నవి. ప్రపంచ జిడిపిలో 5 శాతం కన్నా తక్కువ ఉన్నవి. అలాగే విద్యుత్ డిమాండ్‌లో కూడా తక్కువ ఉన్నవి. అయినప్పటికీ వికేంద్రీకృత సౌరశక్తిని అలవర్చుకోవడంలో ముందుంటున్నాయి. అంటే సౌరశక్తి వినియోగంలోను, ఎలక్ట్రిక్ టెక్నాలజీలను వినియోగించడంలో ముందుంటున్నాయి. అయినా ఇవి చెప్పుకోతగినంతగా పరిగణించబడడం లేదని నివేదిక పేర్కొనడం గమనార్హం. సివిఎఫ్ పరిధిలోని మొత్తం 10 దేశాల్లో ఎనిమిది దేశాలు 2017 నుంచి సోలార్ వినియోగం ముమ్మరం చేసి ఆమేరకు సోలార్ ప్యానెల్ దిగుమతులను అధికారికంగా రికార్డు అయిన సంస్థాపక సామర్థ్యం కన్నా మూడు రెట్లు ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండడం గమనార్హం. దీన్ని బట్టి వికేంద్రీకృత రూఫ్‌టాప్, ఆఫ్‌గ్రిడ్ వ్యవస్థలు వేగంగా విస్తరిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఈ ధోరణి అన్ని రంగాల్లో కనిపిస్తోంది. నమీబియా (35 శాతం), టోగో (18 శాతం) దేశాలు సౌర ఉత్పత్తిలో ముందున్నాయి. నేపాల్ (70 శాతం), శ్రీలంక (64 శాతం) దేశాలు విద్యుత్ వాహనాల వినియోగాన్ని అత్యధికంగా అమలు చేస్తున్నాయి. జోర్డాన్, కర్గిజ్‌స్థాన్ దేశాలు బ్యాటరీ వాహనాల వినియోగాన్ని పెంచుకుంటున్నాయి.



# ఆదాయం కోసం అడ్డగోలు నిర్ణయాలు

## భూముల విలువలకు తోడు..మద్యం ధరలు

## ఈ నెలలోనే మద్యం ధరలు పెంచే యోచన

**హైదరాబాద్,**

రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలను పెంచేసింది. ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఎట్టకేలకు శుక్రవారం నుంచి అమలులోకి తెచ్చింది. మరో వారం పదిరోజుల్లో మద్యం ధరలు కూడా పెరగనున్నాయి. ఒక్కో బాటిల్‌పై 80 నుంచి వందవరకు పెంచుతారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. లిక్కర్ తయారీ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మద్యం ధరలను పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం. ముడి సరుకుల ధరలు, రవాణా ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో మద్యం ధరలను కూడా పెంచాలని లిక్కర్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈమేరకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు పెంచడం ద్వారా ఉచిత పథకాలకు ఢోకా లేకుండా చూసుకుంటున్నారు. అలాగే భూములను కూడా ఎక్కడిక్కడ తెగనమ్ముతున్నారు. ఇదిలావుంటే ఈసారి భూముల విలువలు పెరుగుతాయనే అనుమానంతో ఆస్తుల క్రయ, విక్రయదారులు గురువారం వరకు పెద్ద మొత్తంలో స్లాట్లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా, భూముల మార్కెట్ విలువలు రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రాగానే రిజిస్ట్రేషన్లు తక్కువ
సంఖ్యలో అయ్యాయి. ప్రతి జిల్లాలో సగటున 50శాతం వరకు భూ విలువలు పెరగ్గా, కమర్షియల్ ప్రాంతాల్లో భారీగా పెంచారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు పెద్దగా పెంపు లేదని చెబుతున్నా, ప్రాంతాల వారీగా పెరిగిన మార్కెట్ విలువలను చూస్తుంటే రిజిస్ట్రేషన్ల భారం అధికంగానే ఉంది. భూముల ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలతో పాటు అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న చోట మార్కెట్ విలువలను 50శాతం మేర పెంచారు. గ్రామీణ, పట్టణాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి శాస్త్రీయంగా మార్కెట్ విలువలను సవరించామని అధికారులు చెబుతున్నా, ఆస్తుల క్రయ విక్రయదారులకు భారీగానే భారం మోపారని తెలుస్తోంది. ధరలు పెరుగుతాయని ముందస్తు సమాచారం తోనే పాత ధరలకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో



పలువురు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. భూముల విలువలు సవరణతో మార్కెట్ విలువ ప్రకారం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్లు భారం కానున్నాయి. వాస్తవానికి ఏటా కొంత మేరకు మార్కెట్ విలువలను సవరించాల్సిన ప్రభుత్వం ఏకంగా ఒకేసారి పెంచడంతో ఆస్తుల క్రయవిక్రయదారులపై భారం పెరిగింది. ప్రజలపై భారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానాను నింపేలా మాత్రమే అధికారులు కసరత్తు చేశారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అధికారులు గతంలో ఉన్న మార్కెట్ విలువలను రెట్టింపు చేశారని, ఇది శాస్త్రీయంగా లేదని పలువురు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల విలువను సైతం భారీగా పెంచడంతో ఆస్తుల కొనుగోలుదారులు ఆందోళనకు గురవుతున్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో 100శాతం మేరకు మార్కెట్ విలువలను పెంచారు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో, రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్న చోట స్వల్పంగా పెంచినా, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరేలా మార్కెట్ విలువను పెంపుదల చేశారు. మార్కెట్ విలువలు పెరగడంతో స్టాంపు డ్యూటీ, ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల భారం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధికంగానే ఉండనుంది.

# కరీంనగర్‌లో కూలిన లిఫ్ట్

**కరీంనగర్,**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పెను ప్రమాదం తప్పింది. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు కరీంనగర్‌కు ఎమ్మెల్యే వెళ్లారు. అయితే, కెమిస్ట్ భవన్ రెండో అంతస్తు నుంచి దిగుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక కారణాల వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా రెండో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు పడిపోయింది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు లిఫ్ట్‌లో మరో ఆరుగురు ఉన్నారు. ఏం జరుగుతుందో అర్థం కాక వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, ఎమ్మెల్యే కవ్వంపల్లి లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారని తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, ఆయన అభిమానులు ఆందోళన చెందారు.

# ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం

## అకాల్ తఖ్త్ వద్ద ఖలిస్తాన్ అనుకూల నినాదాలు

**చండీఘడ్,**

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న ప్రముఖ సిక్కు మత కేంద్రం అకాల్ తఖ్త్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆపరేషన్ బ్లూ స్టార్ 42వ వార్షికోత్సవం సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు వినిపించాయి. సిక్కు మిలిటెంట్ నాయకుడు జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలే పోస్టర్లు వెలిశాయి. జూన్ 6, 1984న భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ బ్లూ స్టార్‌లో భింద్రన్‌వాలే మరణించారు.ప్రతి ఏటా జూన్ 6వ తేదీన సిక్కు సమాజంలోని కొన్ని వర్గాలు 'ఘల్లోఘారా దివస్'గా పాటిస్తాయి. ఈ ఏడాది కూడా భింద్రన్ వాలేను స్మరించుకుంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పంజాబ్ పోలీసులు అమృత్‌సర్, దాని పరిసర ప్రాంతాలలో విస్తృతమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల ప్రత్యేక డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ సిన్హా జూన్ 4న జిల్లాలో పర్యటించి, బలగాల మోహరింపును సమీక్షించారు. దాదాపు 4,000 మంది పోలీసు సిబ్బందిని రక్షణ కార్యక్రమాల్లో భాగం చేశారు. కాగా, భింద్రన్‌వాలేను సిక్కు సమాజంలోని కొంతమంది అమరవీరుడిగా భావిస్తే, మరికొందరు ఆయనను పంజాబ్‌లో తీవ్రవాద ఉద్యమానికి ప్రతీకగా చూస్తారు.

# వేలేరుపాడులో అగ్నిప్రమాదం

ఏలూరు, వేలేరుపాడులో మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేలేరుపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, రెండు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరిళ్లలో ఒక్కసారిగా మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. మంటలు భారీగా ఎగసిడపటంతో ఇళ్లలో ఉన్న ఇద్దరు మహిళలు బయటకు రాలేక మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. మృతుల వివరాలు, అగ్నిప్రమాదానికి కారణాలపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# అదుపుతప్పి బోల్తాపడ్డ కారు

నాగర్ కర్నూల్, జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్ మరో వ్యక్తి కారులో జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై వెళుతున్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో కారు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బాలు, ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు బాలు, ప్రవీణ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.---------

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ, డివిజన్, వార్డు సభలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 32 డివిజన్లకు సంబంధించి లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన డివిజన్ సభకు డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, 31వ డివిజన్ కార్పొరేటర్ సంపత్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ, డివిజన్, వార్డు సభలు నిర్వహించి, పారిశుధ్యం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, అరైవ్– అలైవ్, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేరువేరుగా సేకరించి నిర్వీర్యం చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని, వర్షం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల అందజేత, స్వీకరణ, చనిపోయిన, డబుల్, షిఫ్టెడ్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్– అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, గత సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకం కూడా అందించడం జరుగుతుందని, జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.



డిసిపి మాట్లాడుతూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికల సంరక్షణ కొరకు షీ టీం సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, తెలిసిన వాళ్ళు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం ఇస్తే వారిని డి–అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు

-- ముగ్గురు నిందితుల అరెస్ట్: నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య

నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ శ్రీ నల్లపు లింగయ్య ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. తేదీ 03.06.2026న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మరికల్ మండల కేంద్రానికి చెందిన బోడి రాజు (44)ను నిందితులు అల్లెం నాగరాజు, సిరిగిరి భాను ప్రకాష్, ఆనంపల్లి భాస్కర్‌లు ముందస్తు పథకం ప్రకారం తమ వెంట తీసుకెళ్లారు. మృతుడు బోడి రాజు పేరుపై సుమారు రూ.50 లక్షల విలువైన జీవిత బీమా (ఇన్సూరెన్స్) పాలసీ ఉండటంతో, ఆ డబ్బును పొందాలనే ఉద్దేశంతో నిందితులు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పథకం ప్రకారం మృతుడికి అధికంగా మద్యం తాగించి సామన్‌పల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ కట్టెలు మరియు రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా గాయపడిన బోడి రాజును భాను ప్రకాష్‌కు చెందిన కారులో హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తదుపరి నిందితులు మృతుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, దండు చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ మరణించినట్లు తప్పుడు సమాచారం అందించారు. ఈ మేరకు తేదీ 04.06.2026న మృతుడి కుటుంబ సభ్యులు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాద మరణంగా ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా మక్తల్ ఎస్సై రాజు వాహనదారుడైన సిరిగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, దండు చౌరస్తా వద్ద ఎటువంటి రోడ్డు ప్రమాదం జరగలేదని తేలింది. దీంతో నిందితులను లోతుగా విచారించగా హత్య కుట్ర వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో భాగంగా అట్టి కారు డ్రైవర్ భాను ప్రకాష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా హత్య చేసింది తమే అని అంగీకరించడం జరిగింది.



# బడిబాటలో విద్యార్థుల నమోదు పెంపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు లలిత లతో కలిసి పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జూన్ 15వ తేదీన పాఠశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా పాఠశాల తరగతి గదులు, ఆవరణ శుభ్రం చేయించాలని, వంటగది, వంట పాత్రలు శుభ్రపరచాలని, మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం సమకూర్చుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు చేరుకున్నాయని, వెంటనే పాఠశాలలకు చేరవేయాలని మండల విద్యాధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో గత సంవత్సరంలో ఉన్న నమోదు కంటే ఈ సంవత్సరం 10 శాతం అడ్మిషన్లు పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5, 7, 8 తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి సమీప ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో తప్పకుండా చేర్పించి సంబంధిత నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయులచేయు డైస్ స్టూడెంట్ మాడ్యూల్ లో ఇంపోర్ట్ చేయించాలని, విద్యార్థుల నూతన పాఠశాల, ప్రవేశ వివరాలను మండల విద్యాధికారికి నిర్ణీత నమూనాలో సమర్పించాలని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సమీప జూనియర్ కళాశాలలో చేర్పించాలని, ప్రతి విద్యార్థి ప్రాథమిక పాఠశాల దశ నుండి ఇంటర్మీడియట్ దశ వరకు నిరాటంకంగా చదువు కొనసాగించేలా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని, తద్వారా 100 శాతం విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలను వదిలి వెళుతున్న విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చే క్రమంలో తప్పకుండా విద్యార్థి నూతనంగా ప్రవేశం పొందిన పాఠశాల, ప్రవేశ వివరాలను నిర్ణీత నమూనాలో రికార్డులో భద్రపరచాలని, మండల విద్యాధికారికి సమర్పించాలని, తద్వారా డ్రాప్ బాక్స్ లో ఏ విద్యార్థి ఉండకుండా, డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని తెలిపారు. భవిత కేంద్రాలు సరైన క్రమంలో నడిచే విధంగా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని, జూన్ 15న ఏదైనా పాఠశాల పున:ప్రారంభం కానట్లయితే సంబంధిత ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం మొదటి రోజు నుండి అమలు చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు తాము వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు ఎం భరత్ కుమార్, జే సత్తయ్య, కె కృష్ణమూర్తి, కే విజయలక్ష్మి, ఏ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# వానాకాలం వ్యవసాయ సాగుకు ముందస్తు కార్యచరణ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ అధికారులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గత 5–6 సంవత్సరాలతో పోలిస్తే సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎల్–నినో ప్రభావం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పంటల వైవిధ్యీకరణ, మిశ్రమ, స్వల్పకాలిక పంటల సాగు, వంటి ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా అవగాహన కల్పించాలని, విత్తనాలు వేసే ముందు కనీసం 3 నుండి 4 రోజుల పాటు వర్షాలు కురిసి, భూమిలో ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల లోతు వరకు తగిన తేమ ఉన్న తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచనలు అందించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని, పంట అవశేషాలను పొలాలలో తగులబెట్టే చర్యలను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా నేలలో సారం తగ్గిపోవడం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొలాలలో పంట అవశేషాలను తగులబెట్టే రైతులపై గ్రామపంచాయతీల ద్వారా 2 వేల 500 రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని, జరిమానా చెల్లించని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి టోకెన్ల జారీని నిలిపివేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్–నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు 08 రకాల సన్న ధాన్యం సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రసాయన వ్యవసాయం నుండి సహజ, సేంద్రియ వ్యవసాయానికి రైతులను మళ్లించే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 క్లస్టర్లలో ప్రతి క్లస్టర్‌కు 125 మంది రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ అందించి, దశల వారీగా సహజ వ్యవసాయ విధానాల వైపు మళ్లించాలని, నానో యూరియా వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే 10 రోజుల పాటు వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా గ్రామాల వారీగా పర్యటించి రైతులతో సమావేశాలు నిర్వహించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులు, పంటల ఎంపిక, నీటి వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో రైతు నమోదు కార్యక్రమ నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి, గ్రామ పర్యటనల అనంతరం నివేదికలను సమర్పించాలని తెలిపారు. వానాకాలం సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ తాను డిగ్రీ, పిజిడిసిఏ, డిఈడి పూర్తి చేశానని, గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సైదల పద్మ తన ప్రజా పాలన వివరాలను దుగ్నేపల్లి గ్రామపంచాయతీ నుండి చెన్నూరు మున్సిపాలిటీకి మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కడారి బీరయ్య తనకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఊరిలోని అందరి ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు తన భూమిలోకి రావడంతో వ్యవసాయ సాగు చేయలేకపోతున్నానని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సుభాష్ రోడ్ కు చెందిన జె శాంతయ్య తాను సింగరేణి ఉద్యోగం చేసి పదవి విరమణ పొందానని, తాను కష్టార్జితంతో కొనుగోలు చేసిన ఇంటిని తన పెద్ద కుమారుడు ఆక్రమించుకున్నాడని, తన చిన్న కుమారునికి సింగరేణి ఉద్యోగం కల్పించానని, ప్రస్తుతం తన కుమారులు తన, తన భార్య బాగోగులు చూడడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భూపాలపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన బుర్ర లచ్చయ్య తన తండ్రి పేరిట జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి రాములు తనకు గతంలో 88 శాతం దివ్యాంగత్వం నిర్ధారించబడి పింఛన్ మంజూరు అయిందని, ఇప్పుడు తక్కువ శాతంతో నిర్ధారించడంతో పింఛన్ ఆగిపోయిందని, నిరుపేద అయిన తన పరిస్థితి అర్థం చేసుకొని పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ ప్రాంతవాసులు తమ ప్రాంతంలోని రైల్వే గేట్ వెనక ఏర్పాటు చేస్తున్న బార్ కం రెస్టారెంట్ నివాస గృహాల మధ్యన రైల్వే ఫుడ్ ఓవర్ బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్నందున అభ్యంతరాలు తెలుపుతున్నామని, బార్– రెస్టారెంట్ ఏర్పాటు నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పిడిఎస్యూ ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పట్టిక నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. చెన్నూరు పట్టణంలోని పద్మ నగర్ కు చెందిన తన్నీరు ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు మాటలు అబద్ధాలే.. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే: విజయరమణరావు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:**



సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అబద్ధాలను పదేపదే చెప్పి నిజాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నారని అన్నారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా వారిని బ్యాంకుల్లో డిఫాల్టర్లుగా మిగిల్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. రైతులు వరి వేయొద్దని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతు సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. అలాగే కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా సుమారు రూ.3,500 కోట్ల వ్యయంతో మొక్కజొన్న కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటను ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయడంతో పాటు, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో మాత్రం ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధించి రైతులను నష్టపరిచారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు సందర్శించడం లేదన్న ఆరోపణలను ఖండిస్తూ, ఇటీవల పెద్దకల్వల కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు సందర్శించి సమీక్ష నిర్వహించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. కేసీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీ ప్రజాధనం ఖర్చయిందని, చివరకు అది "కూలేశ్వరం"గా మారిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి, జూరాల, కడెం తదితర ప్రాజెక్టులు ఇప్పటికీ సక్రమంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అబద్ధపు విమర్శలు మానుకుని, అవసరమైతే ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని విజయరమణరావు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలు



**అర్జున్ సమాచారం జూన్ 08 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

జైపూర్ మండలంలోని కుందారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, శివ్వారం గ్రామ పంచాయతీలలో సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన ఉదయం 10 గంటలకు గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాల సన్నద్ధత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల గురించి వివరించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి చెత్త వర్గీకరణ కేంద్రాల్లో సేంద్రియ ఎరువును తయారు చేయాలని సూచించారు. త్రాగునీటి సంరక్షణ, "జల సంరక్షణ -- మన సంరక్షణ", మొక్కల పెంపకం, వ్యవసాయ పంటల వైవిధ్యీకరణపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత, మాదక ద్రవ్యాల నివారణ, రహదారి భద్రత అంశాలపై చర్చించి సూచనలు అందించారు. అనంతరం గ్రామస్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీమతి కుక్కల వినోద, శ్రీ దుర్గం మహేష్, శ్రీమతి డేగ స్వప్న, శ్రీమతి వేముల సుధా, శ్రీ టి. అంజన్ గౌడ్ పాల్గొన్నారు. ప్రత్యేక అధికారులు శ్రీ విద్యాసాగర్, శ్రీ జి. సత్యనారాయణ, శ్రీ బాలయ్య, శ్రీ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఎం. విష్ణువర్ధన్, ఎల్. ప్రశాంత్, ఎస్. రాకేష్, ఎం. భాస్కర్, ఆర్. సృజన, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణకు సమాజం బాధ్యతగా ముందుకు రావాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08**





ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎన్‌టీపీసీ కాకతీయ హాల్‌లో ఎన్‌టీపీసీ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ మేయర్, గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, బలహీన నిర్మాణాలు వర్షాకాలంలో ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కాలనీ నాయకులు తమ ప్రాంతాల్లో ప్రమాదకర భవనాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరగడం, సామాజిక మాధ్యమాల ప్రభావం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచడంతో పాటు వారి మొబైల్ ఫోన్ వినియోగాన్ని గమనించాలని సూచించారు. డీసీపీ బి. రామ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రతే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మైనర్ బాలికలు మోసపూరిత సంబంధాల బారినపడి ఇళ్ల నుంచి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తేనే మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని, సమాజంలో సురక్షిత వాతావరణం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలుద్దీన్, ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్, లచ్చన్న, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చన్న పటేల్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08**

రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్–7 కెనాల్‌కు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా చేపట్టనున్న పనులను డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చన్న పటేల్, గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెనాల్ అభివృద్ధి పనులు పూర్తయితే చివరి ఆయకట్టుకు సైతం సాగునీరు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఆరేల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ, వార్డు సభ్యులు బైరెడ్డి అనూష సతీష్, మరుకు చంద్రశేఖర్, బావు కత్తెరశాల స్వరూప, కన్నూరి శ్రావణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంజాల సతీష్, జూకంటి స్వరూప, జిల్లాల గట్టయ్య, గండ్ల అనీల్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భీమారం జీపీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ప్రజావాణి లో కలెక్టర్‌కు ఫిర్యాదు

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచార్, జూన్ 08**



మండల కేంద్రమైన భీమారం గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని స్థానిక నివాసి గోపాల్ ముదిరాజ్ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి చెందిన సుమారు రూ. 23,28,674/- నిధులను శానిటేషన్, త్రాగునీటి పనుల పేరుతో ఎలాంటి పనులు చేయకుండానే సర్పంచ్ , ఉప సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి లు కలిసి అక్రమంగా దారి మళ్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ తన బంధువుల పేరిట, జీపీ మల్టీపర్పస్ వర్కర్ భార్య ఖాతాలోకి, ఎలాంటి సామాగ్రి సరఫరా చేయని దుకాణాల పేరిట, ప్రైవేట్ వ్యక్తుల అకౌంట్లలోకి ఈ సొమ్మును బదిలీ చేసి డ్రా చేసుకున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన గ్రామసభలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడికి పోయాయని ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పకుండా దాటవేశారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకు లావాదేవీల ఆధారాలను కలెక్టర్‌కు సమర్పిస్తూ.. ఈ అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యుల పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.



# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీ

## ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జన్నార్

## పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

## పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్

**హైదరాబాద్,**

చేప మందు పంపిణీ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంపల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండనుంది. భద్రతా చర్యల్లో భాగంగా 3 ౧÷ర్ ఇంజిన్లు అందుబాటులో ఉన్నాయి. భారీ జనసందోహం నేపథ్యంలో ప్రత్యేక అత్యవసర సేవలను ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను అధికారులు కల్పించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం తరపున లక్షకు పైగా చేప పిల్లల ఏర్పాటు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే దాదాపు 50 వేల మంది నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. సాయంత్రం 7 గంటల నుంచే క్యూలైన్లలో ఉండనున్నారు. రాత్రి 9 గంటల 1 నిమిషానికి చేపమందు పంపిణీ ప్రారంభంకానుంది. శుభ ముహూర్తం ప్రకారమే చేపమందు పంపిణీని నిర్వాహకులు ప్రారంభించనున్నారు. ఉబ్బసం, ఆస్తమా బాధితులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. భద్రత, వైద్య సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లతో అధికారులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, తెలిపారు.

# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దంపేట గ్రామ ప్రజలకు షీ టీమ్ అవగాహన సదస్సు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామ సభలో మహిళల భద్రత, రక్షణపై షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో షీ టీమ్ సిబ్బంది మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహిత మహిళలు సమాజంలో, కార్యాలయాల్లో, సామాజిక మాధ్యమాల్లో మరియు ఇతర వ్యక్తుల ద్వారా ఎదుర్కొనే వేధింపులు ప్రస్తుతం ప్రధాన సమస్యగా మారాయని తెలిపారు. కుటుంబ గౌరవం, భయం లేదా ఇతర కారణాలతో అనేక మంది మహిళలు తమకు ఎదురైన వేధింపులను బయటపెట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, షీ టీమ్స్ వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రయాణాల సమయంలో, బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు, కాలనీలు తదితర బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించడం, వెంబడించడం, అసభ్యకరంగా మాట్లాడడం, అసభ్య సైగలు చేయడం లేదా వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసి బెదిరింపులకు పాల్పడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలపై రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లేదా డయల్--100కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి వెంకటేష్, వ్యవసాయ విస్తరణ అధికారి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు సతీష్, జ్యోతి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



7
హైదరాబాద్
మంగళవారం,
9 జూన్ 2026
PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక





# ఓటీటీలోకి వస్తున్న సూర్య బ్లాక్‌బస్టర్ 'వీరభద్రుడు'.. స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన తాజా బ్లాక్‌బస్టర్ చిత్రం 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') థియేటర్లలో ఘన విజయాన్ని అందుకున్న తర్వాత ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. మే 15న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లు నమోదు చేసి ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. థియేటర్లలో మంచి ఆదరణ పొందిన ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ రిలీజ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఇప్పుడు ఆ తేదీ ఖరారైంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. జూన్ 12 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. తమిళంతో పాటు తెలుగు భాషలో కూడా ప్రేక్షకులు ఈ సినిమాను వీక్షించవచ్చు



### మహేష్ బాబుతోనే
# బుచ్చిబాబు నెక్స్ట్ మూవీ..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి మూడు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం రూ. 236 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో దర్శకుడిగా బుచ్చిబాబు మరోసారి తన సత్తా చాటారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా తెరకెక్కిన 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన బుచ్చిబాబు, తొలి చిత్రంతోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు 'పెద్ది'తో మరో భారీ విజయాన్ని అందుకుని 200 కోట్ల మైలురాయిని చేరుకోవడం విశేషంగా మారింది.

# భక్తి, భావోద్వేగాల ఇరుముడి

అగ్ర హీరో రవితేజ నటిస్తున్న ఎమోషనల్ యాక్షన్ డ్రామా 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీమూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా పానిండియా స్థాయిలో విడుదల కానున్నది. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అంకితభావం గల మధ్యతరగతి తండ్రిగా ఈ సినిమాలో రవితేజ కనిపిస్తారని, ఆయన నటన ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, భక్తి, భావోద్వేగాలు, యాక్షన్ అంశాల మేళవింపుగా రానున్న ఈ చిత్రం అన్ని వర్గాలనూ ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. దర్శకుడు శివ నిర్వాణ రాసిన ఈ కథ మానవసంబంధాలు, కుటుంబ విలువల నేపథ్యంలో సాగుతుందని, వాణిజ్య అంశాలు కూడా బలంగానే ఉంటాయని చిత్రబృందం చెబుతున్నది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రియ భవాని శంకర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బేబీ నక్షత్ర కీలక పాత్ర పోషిస్తున్నది. సాయికుమార్, అజయ్‌ఘోష్, రమేశ్ ఇందిర, స్వాసిక ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: విష్ణుశర్మ, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్



# ఉత్కంఠభరితంగా కుంభకర్ణుడితో పోరాటం?

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ నటిస్తున్న 'వారణాసి' సినిమాపై అంచనాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. ఈ సినిమా విడుదల కోసం కేవలం మహేశ్ అభిమానులే కాక, సగటు ప్రేక్షకుడు సైతం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన గత చిత్రాలకు భిన్నంగా శరవేగంగా రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ఇదిలావుంటే.. ఈ సినిమా కథ విషయంలో ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. ఇదొక టైమ్ ట్రావెల్ మూవీ అన్న సంగతి తెలిసిందే. త్రేతాయుగం నుంచి కలియుగం వరకూ ఈ ప్రయాణం నడుస్తుందట. ద్వాపరయుగంలో నీటిలో మునిగిపోయిన ద్వారక వృత్తాంతం కూడా ఈ కథలో భాగమేనని వినికిడి. ఇదిలావుంటే.. ఇందులో మహేష్ కొంత భాగం రాముడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ ఎపిసోడ్‌లో సంగ్రామఘట్టం హైలైట్‌గా నిలుస్తుందట. రాజమౌళి విభిన్నంగా రామరావణ సంగ్రామాన్ని కాకుండా, రామ కుంభకర్ణ సంగ్రామాన్ని హైలైట్ చేశారని వినికిడి.






# 'సింగ్ గీతం' నా 40 ఏండ్ల కల

'నేను యంగ్‌స్టర్‌గా ఉన్నప్పుడు సింగీతం నాకు రెండు కథలు చెప్పారు. అందులో ఒకటి 'పుష్పక విమానం'గా వచ్చింది. ఇప్పుడు రెండో కథ 'సింగ్ గీతం'గా రాబోతున్నది. నాకిప్పుడు 70ఏళ్లు. ఇప్పుడు ఈ సినిమా చూడబోతున్నాను' అని ఆనందం వెలిబుచ్చారు జాతీయ నటుడు కమల్‌హాసన్. సుప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా పతాకాలపై నాగ్ అశ్విన్ నిర్మించిన విభిన్న తరహా చిత్రం 'సింగ్ గీతం'. అయాన్, అహల్య బమ్రూ, శాలినీ కొండెపుడి కీలక పాత్రల పోషించిన ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ స్వరాలందించారు. ఈ నెల 11న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా చెన్నైలో ఆదివారం నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కమల్ హాసన్ మాట్లాడారు. ఇంకా చెబుతూ 'సింగీతం కథలు ఏజ్‌లెస్‌గా ఉంటాయి. సింగీతం ఇప్పటికీ జెన్‌జీ కంటే ముందుంటారు. వైజయంతీ, స్వప్నా సంస్థలు ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిళ్ల శ్రీను బాబు





పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం ముకునూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల రంగారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ముకునూరు గ్రామానికి చెందిన ఎర్రవెల్లి వసంతరావు తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తిప్పనపల్లి ముత్తయ్యను కూడా కలిసి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు హెల్త్ స్క్రీనింగ్ టెస్టుల ప్రారంభం



అర్జున్ సమాచారం జూన్ 08 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా సంఘాల సభ్యుల హెల్త్ స్క్రీనింగ్ టెస్టుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులకు మొత్తం 33 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనతతో పాటు ఇతర ఆరోగ్య సంబంధిత పరీక్షలను చేపడుతున్నారు. టీ-హబ్ (౧-ఎబఎ) సహకారంతో ఈ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడు తున్నాయి. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షల్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు గుర్తించినట్లయితే తదుపరి చికిత్స కోసం అవసరమైన సలహాలు, సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముస్తఫా, వైద్య సిబ్బంది, ఐకేపీ స్టాఫ్, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో ప్రశాంతంగా గౌడ సహకార సంఘం ఎన్నికలు



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:

మంథని పట్టణంలో గౌడ సహకార సంఘం ఎన్నికలు సోమవారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 50 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ సంఘానికి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మంథని, గంగాపురి, సూరాయ్యపల్లె గ్రామాలకు చెందిన సుమారు 151 మంది సభ్యులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో పోలీస్ బందోబస్తుతో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.

## ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విద్యాదాన్ స్కాలర్షిప్ అవకాశం

### నాగేపల్లికి చెందిన గుమ్మడి శశాంక్ ఎంపిక

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08: తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం విద్యాదాన్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్--2026కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సరోజినీ దామోదరన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ స్కాలర్షిప్‌లు అందించబడుతున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎస్.డి. శిబులాల్ కుటుంబం సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీసం 90 శాతం మార్కులు లేదా 9 సీజీపీఏ సాధించి ఉండాలి. దివ్యాంగ విద్యార్థులకు 75 శాతం మార్కులు అర్హతగా నిర్ణయించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా చదువుల కోసం సంవత్సరానికి రూ.10 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. అనంతరం ఉన్నత విద్యలో ప్రతిభ ఆధారంగా సంవత్సరానికి రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక మెరిట్, ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ, హౌస్ వెరిఫికేషన్ ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ మే 5 నుంచి ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగుతుందని, ఆన్‌లైన్ పరీక్ష జూలై 5న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, 2026 ఆదాయ ధృవీకరణ పత్రం, అవసరమైతే దివ్యాంగ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత ఈమెయిల్ ఐడీతో సంబంధిత వెబ్‌సైట్ లేదా విద్యాధాన్ యాప్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. నమోదు అనంతరం ఈమెయిల్‌కు వచ్చే యాక్టివేషన్ లింక్ ద్వారా అప్లికేషన్ పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది (2024--25) మంథని మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి స్వరూప-సమ్మయ్య దంపతుల కుమారుడు గుమ్మడి శశాంక్ ఈ విద్యాదాన్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మి అభినందనలు తెలియజేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వివరాలు ఈమెయిల్ ద్వారానే అందుతాయని, క్రమం తప్పకుండా ఈమెయిల్‌ను పరిశీలించాలని విద్యార్థులకు సూచించారు.



## 99 రోజుల కార్యాచరణతో స్పష్టమైన మార్పు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:




ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి ఫలితాలను క్షేత్రస్థాయిలో అందించడమే లక్ష్యంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలైందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మంత్రులు, గౌరవ ముఖ్యమంత్రి సహా అన్ని శాఖల సమిష్టి కృషితో ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం 99 రోజుల్లోనే ప్రజా సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను చూపడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు చేరవేసినట్లు వెల్లడించారు. ఈ విజయగాథ ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యత, పారదర్శక పాలన, జవాబుదారీతనం మరియు ప్రతి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. సంకల్పం నుంచి సాధన వరకు సాగిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో ముందడుగుగా నిలిచిందన్నారు.

## నాగేపల్లి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహణ

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రజలకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ కొండవెన దివ్య సుధాకర్ యాదవ్ అధ్యక్షత వహించారు. గ్రామసభలో ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, ఎల్‌నీనో సంసిద్ధత, వర్షాకాల ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఎస్‌డబ్ల్యూఎం) రూల్స్--2026పై ప్రజలకు వివరించి, ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారవేయాలని సూచించారు.



గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కాటా రాధ, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, విలేజ్ పంచాయతీ అధికారి, విద్యుత్ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్, వీవోఏలు, రేషన్ డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పన్నూర్ గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహణ



పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూన్ 08:

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంథని సీఐ బోల్లపల్లి రాజు హాజరయ్యారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), వరదల నిర్వహణ మరియు భద్రత తదితర ఏడు అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ బోల్లపల్లి రాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, సైబర్ వేధింపులపై వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీమ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణ, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ తాడవేన శ్రీనివాస్, తహసీల్దార్ సుమన్, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఎన్‌పీడీసీఎల్ ఏఈ మహేందర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధు, ఏఈఓ అరవింద్, కేఎల్‌వీ డాక్టర్ నవ్య పాల్గొని తమ శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్ ఫిర్యాదు

అర్జున్ సమాచారం జూన్ 08 మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని కోరుతూ పీడీఎస్‌యూ (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ చంద్రయ్యకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను పారదర్శకంగా నోటీసు బోర్డులో ప్రదర్శించాలని కోరారు. ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సభ్యుల వివరాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, విద్యాశాఖ, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అధికారుల సంప్రదింపు నంబర్లను నోటీసు బోర్డులో ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించి పరిష్కారం పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసి, అన్ని పాఠశాలల్లో ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.